**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


తేది: 06.08.2015
విజయవాడ

**శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
హైదరాబాదు.

ప్రచురణార్థం: ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. **– ఆర్.లక్ష్మయ్య,** ఆఫీస్ కార్యదర్శి

**ఆర్యా!**

**విషయం: ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళా శాలల్లో కాంట్రాక్టు పద్దతిలో లెక్చరర్స్‌మరియు ఎయిడెడ్ కళాశాలలో పనిచేసే లెక్చరర్స్ సర్వీసులను క్రమబద్దీకరించాలని కోరుతూ...**

ప్రభుత్వ డిగ్రీ మరియు జూనియర్ కళాశాలలో కాంట్రాక్టు పద్ధతిలో లెక్చరర్స్ గత 15 సం॥ల నుండి పని చేస్తున్నారు. వీరంతా ప్రభుత్వ ఆదేశాలు, నియామక పద్ధతుల కనుగుణంగానే నియమించబడ్డారు. నేటికీ వీరి సర్వీసులను క్రమబద్ధీకరించలేదు. పైగా అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారు.

అలాగే జి.ఎం.ఎస్.నెం. 12/1995 ప్రకారం గుంతకల్లు శంకరానంద స్వామి ఎయిడెడ్ కళాశాలలో అన్ ఎయిడెడ్ లెక్చరర్లు పని చేస్తున్నారు. వీరి నియామకాలను శ్రీ కాకతీయ యూనివర్శిటీ కూడా ధృవీకరించింది. 20 సంవత్సరాలయినా వీరి సర్వీసులు నేటికి క్రమ బద్ధీకరించబడలేదు.

చాలీ చాలని వేతనాలతో దశాబ్దం పైబడి కాంట్రాక్టు పద్ధతిలో లెక్చరర్స్‌ను కొనసాగించడం అత్యంత శోచనీయం. ప్రభుత్వం ఇప్పటికైనా కాంట్రాక్టు లెక్చరర్స్ మరియు ఎయిడెడ్ కళాశాలలో పనిచేసే అన్‌ఎయిడెడ్ లెక్చరర్స్ సర్వీసులను క్రమ బద్ధం చేయాలని కోరుతున్నాము.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి